విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 13, మార్చి 2024 | 8పేజీలు

సకల దేవతా గణాలకు వీడ్కోలు

వైభవంగా కైలాస గిరి ప్రదక్షిణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 10వ రోజైన మంగళవారం శివ పార్వతుల గిరిప్రదక్షిణ వేడుకగా జరిగింది. తమ కల్యాణానికి విచ్చేసిన సకల దేవతా గణాలకు ఆది దంపతులు ఘనంగా వీడ్కోలు పలికి కృజ్ఞతలు తెలియచేశారు. అంతకుమునుపు గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి, జ్ఞానప్రసూనాంబ ఉత్సవమూర్తులను అలంకార మండపంలో విశేషంగా అలంకరింప చేశారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను గిరిప్రదక్షిణకు తీసుకెళ్లారు. రాజగోపురం గుండా చతుర్మాడవీధుల్లోకి శివ పార్వతులు ప్రవేశించారు. భేరివారి మండపం వద్ద భేరి కులస్థులు ఇచ్చిన నాగవల్లిని అమ్మవారికి ధరింపచేశారు. అనంతరం జయరామరావువీధి, ఎన్టీ ఆర్ నగర్. తెలుగుగంగ కాలనీ. కైలాసగిరికాలనీ, రాజీవ్ నగర్ మీదుగా గిరి ప్రదక్షిణ జరిగింది. రామాపురం రిజర్వాయరు సమీపంలో గల అంజూరు మండపం వద్ద స్వామి, అమ్మవార్లు

2లో

కార్మిక వ్యతిరేక మతోన్మాద బీజేపీ దాని మిత్ర పక్షాలను ఓడించండి

-ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ నిర్ణయం

విశాలాంధ్ర –తిరుపతి: ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సమావేశం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన తిరుపతి బైరాగి పట్టణంలో గల గంధమనేని శివయ్య భవన్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళిలు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను శరవేగంగా అమలు చేస్తుందని బడ్జెట్లో కోతలు కోస్తోందని కార్పొరేట్ పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నదని దేశంలో అల్లకల్లోలం సృష్టించి మతోన్మాదాన్ని రెచ్చగొట్టి మూడవసారి అధికారంలోకి రావడానికి శత విధాలా ప్రయత్నం చేస్తుందని ప్రాంతీయ పార్టీలను భయపెట్టి సిబిఐ ఈడి మాట వినకపోతే జైలుకు పంపుతామని బెదిరిస్తూ అందరినీ లోబరుచుకునే ప్రయత్నం చేస్తుందని దానికి భయపడే మన రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడు ఊడిగం చేస్తున్నారని విశాఖ ఉక్కును అమ్మేస్తున్న విభజన చట్టం హామీలు అమలుపరచుకున్న ప్రజా వ్యతిరేక విధానాలు తీవ్రతం చేస్తున్న పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించుకున్న పల్లెటత్తు మాట మాట్లాడే ధైర్యం లేనిది పిరికిపంద పార్టీలు వైఎస్సార్సీపీ టిడిపి జనసేన లని వారు అన్నారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న44 కార్మిక చట్టాలను రద్దుపరిచి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలు చేస్తున్న సంగం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా పోతున్న వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి చెప్పకపోయినా అమలు చేసేందుకు సిద్ధమవుతుందని విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించే దానికి రంగం సిద్ధం చేస్తుందని ఉపాధి హామీ చట్టాన్ని నీరు కాలుస్తున్న పటిష్ట పరచాలని సంఘాలు పోరాటం చేస్తున్న రోజుకు 600 రూపాయలు కూలి ఉండాలని అర్బన్ ప్రాంతాలలో కూడా

2

ఎన్నికల బాండ్స్ వివరాలు ఎస్బీఐ విడుదల చేయాలి:సిపిఐ

విశాలాంధ్ర –తిరుపతి: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తిరుపతి జిల్లా సమితి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీలకు ఇచ్చిన ఎన్నికల బాండ్స్ వివరాలను ఎస్బిఐ తక్షణమే విడుదల చేయాలని స్థానిక పూల మార్కెట్ ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, గత నాలుగు సంవత్సరాల లో అమ్మిన బాండ్లు వాటిని కొన్న వివరాలను ఎన్నికల సంఘానికి మార్చి 6వ తేదీలోగా ఎస్బీఐ బ్యాంకు అందించాలని చెప్పినా ఇంతవరకు బహిర్గపరచకుండా కాలయాపన చేయడం ఎస్బిఐ యాజమాన్యానికి తగదని అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో ఎస్బిఐ విఫలమైందని వారు పేర్కొన్నారు. 26 రోజులు గడిచిన వారి వివరాలను వెల్లడించడానికి సరిపోలేదని మరో నాలుగు నెలల సమయం కోరడం వెనక ఎవరి ప్రయోజనాల కోసమో ఎస్బిఐ పని చేస్తుందని సూటిగా అడిగారు. ఎస్బిఐలో కార్యకలాపాలు అన్నిటిని డిజిటలైజ్ చేసిన ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను 26 రోజులు గడిచినా పొందుపరిచి ఇవ్వలేక పోయిందంటే నమ్మశక్యంగా లేదన్నారు మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన వత్తిళ్ల కారణంగానే ఎస్బిఐ ఈ వైఖరి తీసుకుందని వీటిని గోప్యంగా ఉంచడం వలన దేశంలో మరింత అవినీతి పెరుగుతుందని, ప్రజాస్వామ్య మనుగడ సాధించడం కష్టమని ఇప్పటికైనా సుప్రీంకోర్టు ప్రకారం ఎన్నికల బాండ్లు వివరాలను ఎస్బిఐ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగర కార్యదర్శి జె.విశ్వనాథ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ ,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి ,సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు శివ, పద్మనాభరెడ్డి ,రామకృష్ణ,రత్నమ్మ, శ్రీరాములు ,రామచంద్రయ్య, గోవింద ్స్వామి ,నాగరాజు ,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు నవీన్, ప్రవీణ్, హరికృష్ణ నాయకులు బాల, సురేష్ ,విజయమ్మ ,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

భూముల ధరలకు రెక్కలు

కోట్లు పలుకుతున్న డికేటి భూమి

అంతా రెవెన్యూ అధికారులు కనుసన్నల్లో జరుగుతున్నది

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- గతంలో అసైన్మెంట్ భూములు జీవించడానికి ప్రభుత్వం డీకేటి భూములు అందించింది.డీ కే టి వ్యవసాయ భూములకు కాసుల వర్షం కురుస్తున్నది. సామాన్యం మానవుడు బాంబేలెత్తి స్థాయికి ధరలు చుక్కలు చూస్తున్న వైనం మండల కేంద్రంలో వ్యవసాయ భూమి ధరలు ఆకాశాన్ని అందుతున్నాయి.మండలంలో గడిచిన కొన్నేళ్లుగా భూముల విషయంలో ధరలు తారా స్థాయికి చేరుతున్నాయి, మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలైన తహసిల్దార్ , ఎండిఓ కార్యాలయాల ప్రాంతాల చుట్టూ డీకేటీ భూమి సుమారు 100 ఎకరాలు బి కే టి భూమి ఉన్నది. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ధరలు అమాంతంగా పెంచేయడం తో సామాన్య మానవులు బెంబేలెత్తుతున్నారు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు సుమారు ఒక ఎకరా డీకేటి భూమి ప్లాట్లు రూపంలో సెంటు మూడు లక్షలు ధర పెట్టడంతో ఎకరం డీకేటి భూమి సుమారు 3 కోట్ల రూపాయలు ధర పలుకుతున్నది. రెవిన్యూ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడంతో విమర్శలు వెల్లువేతున్నాయి, అంతా రెవెన్యూ అధికారుల కనుసన్నులు నడుస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి, దీంతో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు యదేచ్ఛగా ప్లాట్లు వేసి ఊహించని రీతిలో అధిక ధరలుతో విక్రయిస్తున్నారు, మండల కేంద్రం బజారు వీధి నుండి శ్రీకాళహస్తి ప్రధాన రహదారి యందు ఉన్న పాత రైస్ మిల్ వ్యవసాయ భూమి, నూతన అరుంధతి వాడ వద్ద వ్యవసాయ సెటిల్మెంట్ భూములు ఉన్నాయి, బి ఎన్ కండ్రిగ మండలం 'తుడా' పరిధిలో ఉన్నప్పటికీ, పంచాయతీ అధికారుల నుండి 'తుడా 'అనుమతులు పొందుకొని ఇంటి ప్లాట్లుగా మార్చుకోవాల్సి ఉంది, వ్యవసాయ భూమి ఇంటి ప్లాట్లకు అనుమతి పొందాల్సిన వారు ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలోతొక్కి అక్రమ లేఅవుట్లు వేసి విక్రయాలు చేపడుతున్నారు. సెటిల్మెంట్ భూమి సుమారు 8 కోట్ల రూపాయలు ఎకరం ధరలు అమాంతంగా పెరిగాయి. సామాన్యునికి దొరకని పరిస్థితిశ్రీకాళహస్తి పట్టణ మార్కెట్లోఉన్న ప్లాట్లు ధర కంటే మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ధరల కంటే భూములు, ఇళ్ల స్థలాలు పది రెట్లు అమాంతంగా పెరిగిపోయాయి. ప్రతీ సామాన్యునికి సొంతింటి కల నెరవేర్చుకోవాలనే ఆలోచనలో ఉంటారు. కానీ ప్రస్తుత ధరల ప్రకారం కనీసం 18 అంకణాలు కొనుగోలు చేయాలంటే అష్టలోకాలు కనబడుతున్నాయి 100 గజాల ప్లాట్ కూడా మధ్య తరగతి ప్రజానికం కొనలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఇళ్ల స్థలాల ధరలు పెరగడంతో ఎక్కువ మంది ప్లాట్లను కొనలేకపోతున్నారు.10 ఏళ్ల క్రితం సగం కూడా లేని ధరలు ఒకేసారి పెరిగాయి. ఇళ్ల స్థలాలు దిగువ మధ్య తరగతి పేదలు కొనలేని పరిస్థితి నెలకొన్నది. పంచాయతీ అధికారుల

2

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి:కలెక్టర్

విశాలాంధ్ర –చిత్తూరు : మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించి ఒక్కరికి డబ్బు ఇచ్చేవారుగా ఉండాలి ఉండాలి గాని ఒక్కరి దగ్గర తీసుకొనేలాగా ఉండకూడదని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం చిత్తూరు డీఆర్డీఏ సమావేశం హాల్ నంది డీఆర్డీఏ ఆధ్వర్యంలో నిర్వహించి అంతర్జాతీయ మహిళ దినోత్సవం కార్యక్రమంలో డీఆర్డీఏ పి డి తులసి,యల్ డి యం.హరిష్,ఎస్ బి ఐ. రీజనల్ మేనేజర్ శ్రీవాణి కిషోర్ కుమార్ రెడ్డి,జిల్లా సబ్ రిజిస్టర్ ఉషారాణి, దిశ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ. నాగసౌజన్య లతో కలసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఒక్కరికి డబ్బులు ఇచ్చేవారు గా ఉండాలని, ఒక్కరి దగ్గర డబ్బులు తీసుకొనేలా ఉండకూడదన్నారు. మహిళలు తన కాళ్ళ పై నిలబడినప్పుడే సమాజం లో గౌరవం పెరుగుతుందన్నారు. ఏదైనా చిన్న ఉద్యోగం పొందితే ఆ తర్వాత జీవితంలో ఏమి చేయలేయలేరన్నారు. ఎవరైనా ఉద్యోగం వద్దనుకొని ఏదైనా వ్యాపారం చేయాలనుకునే వారికి వారి తల్లిదండ్రులు ప్రోత్సహించి సపోర్ట్ చేయాలని, అప్పుడే వారు వ్యాపారంలో రాణించగలరని తెలిపారు. 20 నుండి 25 సంవత్సరాల వయస్సు ఉన్న మహిళలు ఏదైనా సాధించాలన్నా పట్టుదల వారి లో ఉంటుందని, ఆ సమయంలో వారికి వివాహాలు చేయడం వల్ల వారు అనుకున్నది సాదించలేరని తెలిపారు. మన ఊరిలోనే సంపాదించాలన్న ఆలోచన విడిచి పెట్టాలన్నారు. ఎక్కడ ఎక్కువ అవకాశాలు ఉంటే అక్కడికి వెళ్లి సంపాదించాలన్నారు. మనము ఎవరినైనా డబ్బులు అడిగితే మనం ఒక మెట్టు కింద దిగినట్లేనని, అప్పుడు మన పట్ల వారు చిన్న చూపు చూడడం జరుగుతుందన్నారు. మహిళలు ఉద్యోగం కంటే వ్యాపారం ద్వారా ఎక్కువగా అర్థకంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. వివిధ రకాల వ్యాపారాల చేసి మీ ప్రాంతంలో ఉన్న వారికి ఉపాధి అవకాశాలు కల్పించేలా మహిళలు ఎదగలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి మాట్లాడుతూ జిల్లాలో యం ఎస్ లు అన్ని లాభాలు బాటలో ఉన్నాయని,రాష్ట్రంలో నే కకా దేశం లోనే చిత్తూరు జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. బి ఎం సి యు లు ద్వారా రోజుకు 2.75 లక్షల లీటర్ల పాలు సేకరించడం జరుగుతుందన్నారు. స్వయం సహాయ సంఘాలు ఏర్పాటుతో మహిళల్లో ఆర్థిక సామాజికంగా చైతన్యం పొందారని, సంఘాల ద్వారా ప్రతి కుటుంబానికి కొంత వరకు ఆర్థిక భరోసా కలిగిందన్నారు. స్వయం సహాయక

2లో

సకల దేవతా గణాలకు వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి)అక్కడ స్వామి, అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం కూడా చేశారు. అంజూరు మండపం నుంచి వేదాం మీదుగా శుక్రబ్రహ్మాశ్రమం సమీపంలోని ఎదురు సేవా మండపానికి స్వామి, అమ్మవార్లు సాయంత్రానికి చేరుకున్నారు. ఎదురు సేవా మండపం వద్ద ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు స్వామి, అమ్మవార్లకు భక్తి పూర్వకంగా స్వాగతం పలికారు. ఎదురు సేవా మండపంలో స్వామి, అమ్మవార్లకు పూజలు చేశారు. అనంతరం శివపార్వతుల ఉత్సవ మూర్తులను ముక్కంటి ఆలయానికి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.రేపు ధ్వజావరోహణంశ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని 11వ రోజైన బుధవారం ధ్వజావరోహణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంతో మహాశివరాత్రి ఉత్సవాలు దాదాపు ముగిసినట్లే. ధ్వజావరోహణం చేసే రాత్రిని దేవరాత్రిగా పిలుస్తారు. క్షీరసాగర మథనంలో అమృతం జనించాక దేవతలు శివ సాన్నిధ్యంలో ధ్వజావరోహణం చేసి... తమ నిజ స్థానాలకు వెళతారు. ఇందులో భాగంగా ఉదయం శివ పార్వతుల ఉత్సవ మూర్తులను పురవీధుల్లో చప్పరాలపై ఊరేగించనున్నారు. ఇక రాత్రి స్వామి వారిని సింహాసనం పైనా... అమ్మవారిని కామధేనువు పైనా పురవీధుల్లో ఊరేగిస్తారు.

కార్మిక వ్యతిరేక మతోన్మాద బీజేపీ దాని మిత్ర పక్షాలను ఓడించండి

(మొదటి పేజీ తరువాయి)ఈ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని కేంద్ర బడ్జెట్లో రెండు లక్షల కోట్ల రూపాయలు ఉపాధి హామీ చట్టానికి కేటాయించాలని దేశవ్యాప్తంగా పోరాటం సాగిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకూడా పట్టటం లేదని అందుకే రానున్న ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి పార్టీని దానికి వంట పాడుతున్న తెలుగుదేశం జనసేన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలను ఓడించాలని రాష్ట్రంలో దేశంలో కార్మిక చట్టాలను కాపాడుకోవడం సాధ్యమవుతుందని ఉపాధి హామీని రక్షించుకోగలమని వ్యవసాయ మూడు నల్ల చట్టాలను రద్దు పరచగలరని రైతాంగానికి పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం సాధ్యమవుతుందని పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలని కడపలో ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వమే నిర్మించాలని విశాఖ ఉక్కును కాపాడుకోవాలన్న రాష్ట్రంలో బిజెపి దాని మిత్రపక్షాలైన తెలుగుదేశం జనసేన పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం తీర్మానించడం జరిగిందని ఇంకా ఈ సమావేశంలో ఈనెల 14వ తేదీ జరుగుతున్న ఢిల్లీలో రైతాంగం నిర్వహిస్తున్న పోరాటానికి మద్దతుగా రైతు సంఘాలు కార్మిక సంఘాలు ప్రజాసంఘాలు ఇచ్చిన పిలుపుని జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తామని అన్ని మండల నియోజకవర్గ కేంద్రాలలో ప్రదర్శనలు నిర్వహిస్తామని రైతాంగానికి అండగా ఉంటూ కార్మిక కర్షక ఐక్యతను కాపాడుతామని తీర్మానించడం జరిగిందిఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ ఆఫీస్ బేరర్స్ కే వై రాజా శివ సిహెచ్ శివకుమార్ శ్రీరాములు వైయస్ మనీ చంద్రబాబు నాగేంద్ర గోవిందస్వామి జాన్ చాముండేశ్వరి నారాయణ హేమావతి నాగ రాజమ్మ వాణి గంగాదేవి ధనలక్ష్మి మురళి మహేష్ శ్రీనివాసులు రైల్వే బాల సురేష్ మహేంద్ర కిషోర్ నరసింహులు అల్లాబకస్ పురుషోత్తం రెడ్డి చంద్రయ్య బుజ్జి లాజరస్ ప్రకాష్ మునీంద్ర చంద్రకళ. నాగేంద్రమ్మ. ధనంజయుడు జయమణి. మరియు జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి:కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)చేయాలన్న సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు,అర్హులైన సంఘ సభ్యులు బ్యాంకు ద్వారా రుణాలు పొంది సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా పురోగతిని సాధిస్తున్నారని తెలిపారు. అలాగే పలు స్వయం సహాయక సంఘంలో స్థిరమైన జీవనోపాదులను ఎంచుకుని ఆర్థికంగా స్థిరపడిన పలువురికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్టు చెప్పారు.అనంతరం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా మహిళా దినోత్సవ ప్రశ్నించుకుని నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన సంఘ సభ్యులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో శ్రీజ దేయిరి సీఈఓ, జిల్లా వ్యవసాయ ఉత్పద్దారుల సంఘం డిపిఎం పిఎం వాసు డిఆర్డిఏ డిపిఎం లు వెంకటేష్, రవి ఏపీఎం లు సూరి మధు నాగేశ్వరరావు వల్లి జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుకన్య పలువురు పి యం లు,వి ఓ లు మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోట్లు పలుకుతున్న డికెటి భూమి

(మొదటి పేజీ తరువాయి) అనుమతి పొందకనే యథాచిక బాలిక వసతి గృహం ముందు భాగంలో ప్లాట్లు రూపంలో విక్రయిస్తున్నారు. మరి కొంతమంది ప్లాట్ కు వేసిన హద్దు రాళ్లు కనబడకుండా ప్లాట్లలోనే చెట్లు పెంచుతున్నారు. చెట్లు తో పాటు ఇంటి స్థలాలు విక్రయిస్తున్నారు. పెరుగుతున్న ఆక్రమణలుభూముల ధరలు బాగా పెరుగుతుండడంతో అక్రమ 'లే అవుట్'లు వెలుస్తున్నాయి. వందల సంఖ్యలో ప్లాట్లను చేసి అమ్మకాలు చేస్తున్నారు. ఇవి కూడా భారీగానే పెరిగాయి. మండలంలో భూముల ధరలు పెరిగినప్పటి నుంచి భూ ఆక్రమణలు పెరిగిపోతున్నాయి. ధరలు లక్షల నుంచి కోట్లకు చేరడంతో ప్రభుత్వ, ప్రైవేట్ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయి. రెవెన్యూ, పంచాయతీ శాఖలోని కొంత మంది అధికారుల సహకారంతో అమ్మకాలు జరుగుతున్నాయి. వీటితో పాటు అసైన్డ్, ఇతర భూములు కూడా అన్యాక్రాంతం అవుతున్నాయి. చట్టాల్లోని లొసుగులను ఆసరాగా చేసుకుని వీటిని అమ్మకాలు చేస్తున్నారు.కాలువలను సైతం కబ్జా చేసి యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. పంచాయతీల పరిధిలో ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేస్తున్నారు. భూముల విలువ రావడంతో పెరుగుతున్న కబ్జాలను అరికట్టడానికి రెవెన్యూ అధికారులు కుంటి సాకులు చెబుతున్నారు. రెవిన్యూ అధికారులు సామాన్య వ్యక్తికి ఒక సమాధానం ధనం కలిగిన వ్యక్తులకు రాచమర్యాదలతో స్వాగతం పలుకుతున్నారు. రెవిన్యూ అధికారులు స్పందించి జరుగుతున్న అక్రమ లేఔట్ లో నియంత్రణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వైయస్సార్ చేయూత నాలుగో విడత చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-సూళ్లూరుపేట : పట్టణంలోని ఎంకెఎం కళ్యాణ్ మండపం నందు వైయస్సార్ చేయూత నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న మన కోసం ఎన్నోసార్లు బటన్ నొక్కి సంక్షేమ పథకాల ద్వారా ఎంతో మందికి లబ్ది చేకూర్చారని రాబోవు ఎన్నికల్లో మనం బటన్ నొక్కి మన ప్రియతమ నాయకులు జగనన్నకు ఓటు వేసి మరల సీఎంగా గెలిపించుకోవాలని కోరారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన ఏకైక పార్టీ వైఎస్ఆర్సిపి పార్టీ అని ఎక్కువ మహిళలకు వైయస్సార్ చేయూత మహిళల అకౌంట్లోనే నగదు జమ అయ్యేవిధంగా బటన్ నొక్కారని తెలిపారు. లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. రాబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్క మహిళ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మెజార్టీతో మరల జగనన్న సీఎం చేసుకోవాలని కోరారు. జగనన్న సీఎం అయితేనే ఈ పథకాలన్నీ అలాగే కొనసాగుతాయని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు ఈ పథకాలన్నీ తుంగల్లో తగ్గాలని పన్నాగం పన్నుతున్నారని కావున ప్రతి ఒక్క మహిళ ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి వైఎస్ఆర్సిపి అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దెబ్బల శ్రీమంత్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం లో ఎంతోమంది నిరుపేదలకు సంక్షేమ పథకాల ద్వారా ఇల్లు లేని వారికి ఇల్లు, వృద్ధాప్య పెన్షన్, అమ్మ వడి, వసతి దీవెన, విద్య దీవెన, రైతు భరోసా, డ్వాక్రా మహిళలకు జగనన్న సురక్ష, మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన నిరుపేదలను ఆదుకున్న ఘనత మన జగనన్నది అన్నారు. అలాగే రాబో ఎన్నికల్లో అందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మన శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య గెలిపించి మనందరం సంజీవయ్యను మంత్రిగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పద్మావతి, చిన్ని సత్యం, వార్డు సభ్యులు, పముజుల విజయలక్ష్మి, మీజూరు రామకృష్ణారెడ్డి, సన్నారెడ్డి సౌజన్య రెడ్డి, జనార్దన్, తుపాకుల ప్రసాదు, అయితే శ్రీధర్, కాకి శ్రీరామ్మూర్తి, మెప్మా అధ్యక్షురాలు స్వప్న, మెప్మా సభ్యులు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ గురుమూర్తి చే సెంట్రల్ లైటింగ్ ప్రారంభం

విశాలాంధ్ర వెంకటగిరి: వెంకటగిరిలోని పెంచలకోన ఏర్పేడు జాతీయ రహదారిపై క్రాస్ రోడ్ నుండి బంగారుపేట వరకు ఎంపీ నిధులతో ఏర్పాటుచేసిన సెంట్రల్ లైటింగ్ పనులను వైఎస్ఆర్సిపి తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ,తిరుపతి ఎంపీ గురుమూర్తి శిలాఫలకాలనులిను ఆవిష్కరించారు. వీరు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ లైటింగ్ నిర్మాణానికి జాతీయ రహదారి నిర్మాణాల శాఖ అద్దంకులు చెప్పినట్టుగా సమస్యను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి లైటింగ్ ఏర్పాటుకు అనుమతులు తీసుకురావడంలో ఎంపీ గురుమూర్తి ఎంతో శ్రమించారని పెద్ద మనసుతో తన నిధులనుంచి 1 41 లతో ఈ లైటింగ్ నిర్మాణాన్ని ఏర్పాటు చేశారని అదేవిధంగా వెంకటగిరి రైల్వే స్టేషన్ పై ఓవర్ బ్రిడ్జిని నాయుడుపేట మార్గంలో ఏర్పాటు చేయుటకు కృషి చేశారని త్వరలో ఆ కల కూడా నిజం కాబోతున్నదని తెలిపారు రైల్వే స్టేషన్ నుంచి బ్రిడ్జి వరకు 99 పోలు మాత్రమే ఉన్నాయని నూతనంగా 87 పోల్స్ తో పాటు లైటింగ్ ఏర్పాటు చేస్తారని మరో వారం రోజుల్లో స్తంభాలు ఏర్పాటు చేసి లైట్లు వెలుగులకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి మున్సిపాలిటీ వార్

ఇఫ్తార్ విందు నందు పాల్గొన్న కిలివేటి సంజీవయ్య

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణపరిధిలో అమరాగార్డెన్ నందు ఉన్న మసీదులో మంగళవారం 14వ వార్డు కౌన్సిలర్ షేక్ షబ్బీర్ భాష ఆధ్వర్యంలో,ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి,నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి లతో కలిసి ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈసందర్భంగా కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ ముస్లింలకు పవిత్రమైన రంజాన్ మాసం సోమవారం నుంచి మొదలైంది అని తెలిపారు. ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శు భాకాంక్షలు ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట ప్రముఖ న్యాయవాది చదలవాడ కుమార్,స్థానిక కౌన్సిలర్లు పాపారెడ్డి చంద్రారెడ్డి,ధారా రవి,పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు వైయస్సార్ చేయూత : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - తడ : మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు అనే మేనిఫెస్టోను ప్రవేశపెట్టారని సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు మంగళవారంతడ మండల పరిధిలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నాల్గోవ విడత వైయస్సార్ చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమానికి సూళ్లూరుపేట శాసనసభ్యులు శ్రీ కిలివేటి సంజీవయ్య ముఖ్యఅతిథిగా హాజరై, పొదుపు మహిళలకు ఆసరా చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన గౌరవ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పొదుపు మహిళలకు అభివాదం చేస్తూ ముందుకు కదలగా, పొదుపు మహిళలు పూలు వేస్తూ సాదర స్వాగతం పలికారు,

కారిపాకం హైస్కూల్లో సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణ

విశాలాంధ్ర - వరదయ్యపాలెం :తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం కారిపాకం హైస్కూల్లో ఈ రోజు చదువులతల్లి సరస్వతిదేవి విగ్రహన్ని విరాళా దాతల సహాయ సహకారాలతో విద్య కమిటీ చైర్మన్ మునస్వామి, కారిపాకం సర్పంచ్ వేనాటి ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించి సుమారు 100 మందికి పైగా అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కారిపాకం సర్పంచ్ వేనాటి ఆనంద్ మాట్లాడుతూ కారిపాకం స్కూల్లో సరస్వతి దేవి విగ్రహన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు.విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకొని రావాలని ఇంకా విద్యార్థులకు కావలసిన విద్య సామాగ్రి సదుపాయాలు పంచాయతీ తరపున అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతలు, కారిపాకం సర్పంచ్ ఆనంద్, విద్య కమిటీ చైర్మన్ మునస్వామి కారిపాకం పంచాయతీ గ్రామ ప్రజలు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయహుండి లెక్కింపు

విశాలాంధ్ర-చిట్టమూరు:మండల పరిధిలోని మల్లాంలో గల ప్రసిద్ధిగాంచిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ఉంది నీ ఆలయ కమిటీ చైర్మన్ చిల్లకూరు సాయిరెడ్డి మరియు కార్య నిర్వహణ అధికారి శశాంక్ ఎండోమెంట్ అధికారి శ్రీనివాసులు ఆలయ కమిటీ సభ్యులు తో కలిసి మంగళవారం లెక్కించడం జరిగినది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ చిల్లకూరు సాయికుమార్ రెడ్డి మాట్లాడుతూ గడచిన ఆరు నెలలకు గాను భక్తులు స్వామి వారిని దర్శించుకుని వారి కోరికలు మేరకు హుండీలో వేసిన నగదును ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఎండోమెంట్ అధికారి సమక్షంలో ఉండి లోని మొత్తాన్ని లెక్కించగా 481844 రూపాయలు వచ్చినట్లు సాయి రెడ్డి తెలిపారు.

శిక్షణతో ఉపాధికి ఊతం-చేతి వృత్తులకు అత్యంత ప్రాధాన్యం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :ఉపాధికి ఊతం ఇచ్చే శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం గాంధీపురం ఎన్ ఆర్ ఐ స్కూల్ లో పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద టైలరింగ్ లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. తిరుపతి జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి, ఇన్చార్జి జ్ఞాన శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విశ్వకర్మ యోజన శిక్షణలో భాగంగా తిరుపతి రూరల్ మండలంలో 5 వేల మహిళలు టైలరింగ్ లో శిక్షణ పూర్తి చేసుకున్నారు. గతేడాది కూడా తిరుపతి రూరల్ మండలం పరిధిలో టైలరింగ్ లో శిక్షణ ఇచ్చారు.చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను ఆర్థికంగా చేయూత కల్పించేందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కృషి చేశారని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు.యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తిరుపతి రూరల్ మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు.విశ్వకర్మ యోజన ద్వారా చంద్రగిరి నియోజకవర్గంలో శిక్షణ పూర్తిచేసుకుని మహిళా అభ్యర్థులకు వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.పరిశ్రమల శాఖ జిల్లా జనరల్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విశ్వకర్మ యోజన ద్వారా అనేక శిక్షణా కార్యక్రమాలను భారత ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. మేస్త్రీ, బార్బర్, కుమ్మరి తదితర చేతివృత్తులకు శిక్షణకు అవకాశం ఉందన్నారు.కాగా,ఎక్కువ మంది టైలరింగ్ లో శిక్షణ తీసుకుంటున్నారని తెలియజేశారు.భారత ప్రభుత్వం ఇప్పటికే అనేక మందికి శిక్షణలు ఇస్తూ.. ఉపాధి అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు.మాస్ సంస్థ అధినేత జ్ఞాన శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి కుట్టుమిషన్,శిక్షణ సమయంలో రూ.500 లను వారి అకౌంట్ లో జమ చేస్తున్నట్లు తెలిపారు.రూ.50 వేల నుంచి రూ.3 లక్షల వరకు రుణ సదుపాయాన్ని కల్పిస్తామన్నారు.రూ.15 వేలు విలువ చేసే టూల్ కిట్ ను అందజేస్తున్నట్లు తెలియజేశారు. శిక్షణ లో మూడు పూటలా భోజనం సదుపాయం ఏర్పాటు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ యశోద, వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, ఎంపీటీసీ జయకుమార్, అవిలాల సర్పంచ్ వెంకటరమణ, లింగేశ్వరనగర్ సర్పంచ్ కోటేశ్వరరావు ు పాల్గొన్నారు.

ఘనంగా భాష్యం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ దినోత్సవం

విశాలాంధ్ర – తిరుపతి సిటీ: స్థానిక వరదరాజు నగర్ శ్రీపురం కాలనీలో ఉన్న భాష్యం స్కూల్ నందు జోనల్ ఇన్చార్జి లక్ష్మణ్ ఆధ్వర్యంలో రైసింగ్ స్టార్స్ గ్రాడ్యుయేషన్ డే,కల్చరల్ ఫస్ట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోర్డ్ ట్రస్ట్ హాస్పిటల్ డైరెక్టర్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ రెడ్డప్ప, సిమ్స్ డైరెక్టర్ అండ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆర్ వి కుమార్ విచ్చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సమగ్ర వికాసానికి సాంస్కృతిక కార్యక్రమాలు దోహదపడతాయని సాంస్కృతిక దినోత్సవంలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం కలుగుతుందని తెలిపారు. అలాగే కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రజెంటేషన్ సామర్థ్యాలు మెరుగుపరుచుకోగలరని తెలిపారు.అనంతరం స్విమ్స్ డైరెక్టర్ ఆర్ వి కుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణానికి పునాది ఎంత ముఖ్యమో ఒక పాఠశాల విద్యా ప్రగతి అభివృద్ధి చెందడానికి ప్రైమరీ విద్యార్థుల ప్రగతి అంతే ముఖ్యమన్నారు. చిన్నారి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విధానం ఎంతో ఆహ్లాదకరంగా ఉత్తేజాన్ని నింపిందని తెలిపారు.తన బాల్యం తనకు జ్ఞప్తికి వచ్చిందని అన్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మ కతను వెలికి తీయడం కోసం కృషి చేసిన ఉపాధ్యాయులు పాఠశాల ప్రిన్సిపాల్ బాలాజీ, లిటిల్ చాంప్స్ ఇన్చార్జి సుధా కుమారిని అభినందించారు.

వైఎస్ఆర్సిపి ఆవిర్భావ వేడుకలు



విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణ పరిధిలో మంగళవారం పాతబస్టాండ్ సర్కిల్ వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య తొలత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉంచిన 50 కేజీల బారికేకు కటింగ్ జరిపారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, పార్టీ 13 వసంతాలు పూర్తిచేసుకుని 14వ వసంతంలో అడుగుపెట్టడం తమకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. పేదల పక్షాన, పెత్తందారుల మీద పోరాటం చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి బాసటగా నిలిచి, మరోసారి జగనన్న ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జడ్పీ బాలికల హై స్కూల్ జగనన్న ఆరోగ్య సురక్షకు

విశేష స్పందన

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమానికి రోగుల నుంచి విశేష స్పందన లభించింది. మంగళవారం హై స్కూల్ ప్రాంగణము నందు గ్రామ సర్పంచ్ మంజుల రమేష్ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాసుకుప్పం పీహెచ్సీ వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద రోగులకు వరంగా మారిందన్నారు.ఈ క్యాంపులో సాధారణ వైద్యులతో పాటు ప్రత్యేక వైద్య నిపుణులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు.క్యాంపుకు వస్తున్న ప్రతి రోగికి బిపి,షుగర్,హిమోగ్లోబిన్ వంటి పరీక్షలను వైద్య సిబ్బంది నిర్వహిస్తున్నట్టు చెప్పారు జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత క్యాంపులో పాల్గొన్న రోగులను దాసుకుప్పం పీహెచ్సీ వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులు సందీప్ కృష్ణ, సోహుల్ తదితరులు బృందం రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ నేపథ్యంలో క్యాంపుకు 323 మంది రోగులు రాగా మహిళలు 182,పురుషులు 92 విద్యార్థులు 30 మంది,మరో 14 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ క్రమంలో జగనన్న మందుల సంచులను ఎంపిహెచ్ఓ సుబ్రహ్మణ్యం, పంచాయతీ సెక్రటరీ ముని రవికుమార్ రోగులకు అందించారు.ఈ కార్యక్రమంలో దాసుకుప్పం పీహెచ్సీ ఎంపిహెచ్ఈఓ సుబ్రమణ్యం,సూపర్వైజర్ నాగజ్యోతి,ఫార్మాసిస్టు భార్గవి,హెల్త్ అసిస్టెంట్ షణ్ముగం, ఏఎన్ఎంలత,ఎంఎల్ హెచ్పి సుమ పలువురు ఆశా వర్కర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

డీవి సత్రంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్

విశాలాంధ్ర- దొరవారిసత్రం : దొరవారి సత్రం మండల పరిధిలోని తనయాలి, బుదురు, డివి సత్రం తదితర గ్రామాల్లో మంగళవారం నాయుడుపేట రూరల్ సిఐ జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో ముందస్తుగా ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ఫ్లాగ్ మార్చ్ తో గ్రామాలలో తిరిగారు. ఎస్సై తిరుమల రావు అతని సిబ్బందితో గ్రామాలు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేస్తున్నారు.

దళితులకు తెలుగుదేశం పార్టీతో ఉన్నత పదవులు

విశాలాంధ్ర - రామ చంద్రాపురం : దళితులు రాజకీయంగా కానే కాకుండా అన్ని రంగాలలో తెలుగుదేశం పార్టీతో ఎన్నో ఉన్నత పదవులు పొందారని ఆ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు అన్నారు. చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గెలుపు కోసం ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం కమ్మపల్లి పంచాయతీలోని దేశూరి కండ్రిగ, హరిజనవాడ మహన్న వారి పల్లి దళితవాడ,కమ్మపల్లి దళితవాడలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామదేవతలకు పూజలు చేశారు అనంతరం తెలుగుదేశం పార్టీ ప్రజలకు అందించనున్న సూపర్ సిక్స్ పథకాల తో కూడిన కరపత్రం అందరికీ అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అత్యుత్తమ పదవులైన లోక్ సభ స్పీకర్ గా దళితుడైన జియంసి బాలయోగిని, రాష్ట్ర అసెంబ్లీ స్పకరుగా ప్రతిభా భారతిని నియమించిన ఘనత టిడిపిదే అన్నారు.ఎందరిలోనూ రాజకీయ చైతన్యం కలిగించి పలు పదవుల అలంకరణకు దారి చూపింది తెలుగుదేశం పార్టీ అన్నారు. రాష్ట్రంలో దళితులపైన జరుగుతున్న దాడుల పైన ఆందోళన వ్యక్తం చేశారు. బిడ్డల భవిష్యత్తు కోసం చంద్రగిరిలో పులివర్తి నాని ఎమ్మెల్యేగా గెలవాల్సిన అవసరాన్ని తేల్చి చెప్పారు. అదేవిధంగా రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు రావలసిన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిరంజీవి, నాయకులు తగీరు మధు, మణికంఠ,మాజి సర్పంచ్ రవి కుమార్,రాజా,శేషాద్రి ప్రసాద్, మహేష్, రాజశేఖర్, వెంకటరామయ్య, రామ్మూర్తి, మహేష్, జ్ఞాన శేఖర్ చిట్టటమ్మ, గిరిజమ్మ,విజయనిర్మల,నాగమ్మ పాల్గొన్నారు.

రెండు నాటు తుపాకులు స్వాధీనం -5 మంది ముద్దాయిలు అరెస్టు

విశాలాంధ్ర -కార్వేటినగరం: అక్రమంగా దాచి ఉంచిన రెండు నాటు తుపాకులను స్వాధీనం చేసుకుని 5 మంది ముద్దాయులను అరెస్టు చేసినట్లు నగరి డీఎస్పీ కేఎస్ మూర్తి వెల్లడించారు. మంగవారం స్థానిక సీఐ కార్యాలయం ఆవరణంలో ముద్దాయులను అరెస్టు చూపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ చిత్తూరు ఎస్పీ జాషువా. ఆదేశాల మేరకు గ్రామాలను సందర్శించి నాటు సారా, తమిళనాడు, కర్ణాటకు మద్యం అమ్మకాలు, అసాంఘీక కార్యక్రమాలపై నిఘా ఉంచాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో భాగంగా వెదురుకుప్పం మండలం జక్కదొన్న సమీపంలోని నక్కల దిన్నె గ్రామంలో నాటు తుఫాకులు ఉన్నట్లు అందిన సమాచారం మేరకు వెదురుకుప్పం ఎస్.ఐ వెంకటేశులు గ్రామంలో ఆకస్మికంగా తనిఖీలు చేయడంతో రెండు నాటు తుఫాకులతో 5 మంది వేటకు వెళ్లుతున్నట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసుకుని రిమాండ్కు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. నాటు తుపాకులను చేదించి నిందితులను పట్టుకున్న ఎస్.ఐ వెంకటేశులు, సహకరించిన సిబ్బందికి రివార్డులు అందించడం జరుగుతుందన్నారు. అలాగే ఎన్నికల దృష్య అక్రమ మద్యం అమ్మకాలు, నాటు సారా తయారీలు, వంటి అసాంఘీక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, అలాగే సమస్య గ్రామాల్లో త్వరలో కేంద్రబలగాలతో నిఘా ఉంచుతామని హెచ్చరించారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లయితే వారిపై కేసునమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ పావన్కుమార్, సీ.ఐ సత్యబాబు, పలువురు.

ఆదరించండి అభివృద్ధి చేసాం

చిత్తూర్ టిడిపి అభ్యర్థి గురజాల జగన్మోహన్

విశాలాంధ్ర -చిత్తూరు: రానున్న ఎన్నికల్లో చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే చిత్తూరు నియోజ వర్గాన్ని ఆదర్శంగ తీర్చిదిద్దానని చిత్తూర్ టిడిపి అభ్యర్థి గురజాల జగన్మోహన్ తెలిపారు. మంగళవారం సాయంత్రం చిత్తూరు నగరం సివికేఎన్ కాలేజీలో టిడిపి జనసేన బిజెపి పార్టీల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల్లో వైసిపి పార్టీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని విధాలగా నష్టపోయిందన్నారు. దేశంలో రాజధాని లేని ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. తన ఎమ్మెల్యేగా గెలిపిస్తే చిత్తూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్ది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఏఎస్ మనోహర్ ,సి కె బాబు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ మేయర్ హేమలత టిడిపి జనసేన బిజెపి పార్టీ నేతలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

జనరల్ నోటీసు

ఇందు మూలంగా తెలియజేయడమేమనగా నా యొక్క క్లయింటు గారు తిరుపతి డిస్ట్రిక్ అవిలాల గ్రామము నందు సర్వేనెం.9 పూరా విస్తీర్ణం 1.57 సెంట్లు, ఇనాం పట్టాదారుని చలిచీమల చంగమునాయుడు గారి భార్య చలిచీమల భుచ్చమ్మాల్ రికార్డుపరంగా నమోదు అయివున్నది. పై కనిన ఆస్తి మా యొక్క స్వాదీన అనుభవములో వున్నది. సదరు ఆస్తులు పై బ్యాంకు వారు ఎవ్వరికైనా లోను మంజూరుచేసిన మరియు రిజిష్ట్రేషన్ చేసిన అది చట్టరీత్య నేరము. ఎలాంటి ఋణము పొందిన వారికి సివిల్ క్రిమనల్ క్రింద చట్టరీత్య చర్యలు తీసుకోబడును.

యం. నరేంద్రకుమార్, MA.,B.Ed.,LLB
అడ్వకేట్ : నెం.2-1, టీచర్ కాలని,
పిచ్చాటూరు(మం), తిరుపతి జిల్లా.
సెల్ : 70103 80578

ప్రజలకు అండగా ఉంటాం : మేరిగ

విశాలాంధ్ర - గూడూరు : నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించి ప్రజలకు అండగా నిలుస్తానని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ ప్రజలకు హామీ ఇచ్చారు. మంగళవారం వైకాపా ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గూడూరు పట్టణంలోని బనిగిసాహెబ్ ప్రాంతంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి మేరిగ మురళీధర్ తో పాటు స్వచ్ఛాంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తొలుత దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పార్టీ జెండాను ఎగుర వేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జోహార్ వైఎస్సార్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి కులాలకు అతీతంగా, రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అందించారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ పూర్తి చేశారని కీర్తించారు. అదేబాటలో ఆయన తనయుడు సీఎం జగన్మోహన్ రెడ్డి పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపించేందుకు అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. స్వచ్ఛాంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ మరణించిన తరువాత జగన్మోహన్ రెడ్డిని కాంగ్రెస్, టిడిపి వంటి పార్టీలు అనేక ఇబ్బందులకు గురిచేసినా ధైర్యంగా ముందడుగు వేశారన్నారు. ప్రజలే నా వాళ్ళు అంటూ ముందుకు కదలడంతో నేడు దేశంలోనే గుర్తింపు పొందారని తెలిపారు. ప్రజా సంకల్పయాత్రలో ప్రజల ఇబ్బందులు గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల హృదయాల్లో జగన్ నిలిచిపోయారన్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన నగదు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం వైకాపాకే సాధ్యమైందన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రిజర్వేషన్లను సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేశారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మేరిగ మురళిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, చేవూరు విజయ్ మోహన్ రెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్ రెడ్డి, కోడూరు మీరారెడ్డి, నాశిన నాగులు, బత్తిని విజయకుమార్, కొండూరు సునీల్ రెడ్డి, బాబు రెడ్డి, మగ్దూం మొహిద్దీన్, పూర్ణచంద్ర, అశోక్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కుమార్ రాజా, అన్నం మురళి, హాషిమ్, సాయి, ముని, కాంద్ర నారాయణ రెడ్డి, షేక్. జహీర్, షేక్. బాబు, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిని మోదీ అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారు

- నూతన రైలు, జన ఔషధీ కేంద్ర ప్రారంభంలో బీజేపీ నేతలు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ప్రధాని నరేంద్ర మోడీ తిరుపతి నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారని బీజేపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుండాల గోపీనాథ్ రెడ్డి పేర్కొన్నారు. కేరళ రాష్ట్రంలోని కొల్లం నుంచి తిరుపతి వరకు నూతన ట్రైన్ ను ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. అలాగే తిరుపతి రైల్వే స్టేషన్ లో జన ఔషధీ కేంద్రాన్ని కూడా ప్రధాని మోడీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రైల్వే స్టేషన్ నుంచి తిరుపతి ఎంపీ గురుమూర్తి, రైల్వే స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ అతి తక్కువ ధరకు అన్ని రకాల మందులు జన ఔషధి కేంద్రల్లో లభిస్తాయని పేర్కొన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విభజన చట్టంలోని అనేక హామీలను సైతం మోడీ అమలు చేశారని గుర్తు చేశారు. శ్రీవారి దీవెనలు, ప్రజల ఆశీస్సులతో మరో మారు నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ, బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్, సామంచి శ్రీనివాస్, మల్లకుప్పం శేఖర్, పెనుబాల చంద్రశేఖర్, డాక్టర్ శ్రీహరి రావు, పాటిబండ మురళి, ప్రభాకర్ నాయుడు, జనార్దన్ రెడ్డి, కవిత, అనూష ,తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, పిసి రాయల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపయుక్తమైన ప్రదర్శన

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : విద్యార్థులు ఒత్తిడి నుండి జయించుటకు ఉపయోగపడే విధంగా విద్యార్థులను ఊరటపరచడానికి ఉపయుక్తమైన ప్రదర్శనతో విద్యార్థులు ఉపశమనం కలిగే విధంగా ఉపాధ్యాయులు వినూత్నమైన ప్రదర్శన మండలంలోని కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయుడు రూపేష్ కుమార్ నిర్వహించారు. ఈ నెల 18 నుండి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి సన్నద్ధతలో భాగంగా కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతుల నిర్వహణలో భాగంగా రామాయణాన్ని విద్యార్థులకు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు యువశ్రీ మురళి తెలుపుతూ పదవ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశంలో రామాయణం కలదని, తెలుగు ప్రశ్న పత్రంలో సంఘటనలు, పాత్ర స్వభావం, వ్యాసరూప ప్రశ్నలతో పాటు 20 మార్కులకు ఈ ఉపవాచకం రామాయణం నుంచి అడుగుతారని, ఇప్పటికే రామాయణం బోధనతో పాటు వివరించగా, ఒకసారి విద్యార్థులకు చిత్రాన్ని ప్రత్యక్షంగా కథనాత్మక రూపంలో చూస్తే ఉపయుక్తంగా గుర్తుంటుందని తెలిపారు. రామాయణం చిత్రాన్ని పాఠశాల టీవీలో చూపిస్తూ చిత్రంలో పాత్రలను వివరించారు. వ్యాయామ ఉపాధ్యాయులు దాసు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా వైస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - బాలాయ పల్లి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని వైస్సార్సీపీ మండల అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం లోని వైస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకు అధికారం మీద మాత్రమే ప్రేమ అని, అంతే తప్ప ప్రజలు, వారి అవసరాల మీద ఏమాత్రం ప్రేమ లేదన్నారు. ఈ ఐదేళ్లలో నేను మంచి చేశాననిపిస్తేనే ఓటెయ్యమని జగన్ అంటున్నారు. నా రాజకీయ జీవితంలో ఏనాడూ ఇలాంటి నాయకుడ్ని చూడలేదు. తన పాదయాత్రలో జనం చెప్పినవన్నీ జగన్ నోట్ చేసుకున్నారు. ప్రజా అవసరాల మీదనే జగన్ పాదయాత్ర చేశారు. జగన్ సృష్టించిన చరిత్రని చెరిపేయటం ఎవరి తరం కాదన్నారు. ప్రజల అవసరాలే తన ఎజెండా అని చెప్పిన ఏకైక నాయకుడు జగన్ ఇలాంటి నాయకుడికి ప్రజలందరి ఆశీస్సులు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. జగన్ అంటేనే విశ్వసనీయత. చెప్పిన మాట ప్రకారం మ్యానిఫెస్టో అమలు చేసిన ఘనత జగన్‌ది అని ఆయన కొనియాడారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలు లో వెంకటగిరి లో నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా కార్యదర్శి తులసి రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ రావి రమేష్ చౌదరి,సొసైటీ అధ్యక్షులు వల్లంటి రాంబాబు, వెంకటరమణ రెడ్డి,సర్పంచ్ లు వెంకటసుబ్బయ్య, సుధాకర్ బాబు,వైస్సార్సీపీ నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు,కిషోర్ రెడ్డి, కాటూరు ప్రసాద్ రెడ్డి,రామ్మూర్తి యాదవ్,మద్దూరు వెంకటేశ్వర్లు, జడపల్లి కోటేశ్వరరావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుచానూరు పంచాయితీ సమస్యలకు పరిష్కారం చూపండి

అండర్ డ్రైనేజ్, రోడ్లు సమస్యలు వేధిస్తున్నాయి
సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా గెలిపించండి

ఇంటింటి ప్రచారంలో పులివర్తి నాని

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు పంచాయితీలో సమస్యలు తిష్ట వేశాయని స్థానికులు చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని దృష్టికి తీసుకువచ్చారు. మంగళవారం "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" "బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాలలో భాగంగా పులివర్తి నాని చంద్రశేఖర్ కాలనీ, ఎస్.వి.పి కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా జనసేన, టీడీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి నాని ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి పట్టాలు, డ్రైనేజీ, కాలువలు లేక పంచాయితీలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసిందని పులివర్తి నాని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అభివృద్ధే తప్ప వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమని అన్నారు. కోట్లాది రూపాయలతో వీధి వీధినా సిమెంటు రోడ్లు వేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని, గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎక్కడైనా రోడ్లు నిర్మించిన సంఘటనలు ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు. వైసీపీ పాలనలో అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం తిరిగి టీడీపీతోనే సాధ్యమని, గ్రామాలు అభివృద్ధి దిశగా పయనించాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని అన్నారు. పార్టీ ప్రకటించిన "సూపర్ సిక్స్" పథకాలను ఇంటింటికి తిరిగి వివరించి టిడిపికి మద్దతుగా నిలవాలని కోరారు. పంచాయితీలోని ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని ధీమా వ్యక్తం చేశారు.రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఘనంగా వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - రామచంద్రా పురం: మండలంలోని నెన్నూరులో వైయస్సార్సీపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఏవి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ లో కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వల్లేటి ఢిల్లీ భాను కుమార్ రెడ్డి, వైయస్సార్సీపి మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ టి గిరిధర్ రెడ్డి, నాయకులు ఈశ్వర్ రెడ్డి, చంద్రారెడ్డి, డివిజన్ అధ్యక్షులు పొలపర్తి బాబు యాదవ్,ముచ్చేలి భాస్కర్ రెడ్డి ఎంపిటిసి ఎద్దుల రాజేష్, భాస్కర్ యాదవ్,మధు,యశ్వంత్ రెడ్డి, నెల్లేపల్లి వెంకటేష్,మురళి, శంకరయ్య,మారయ్య, రాజేంద్రప్రసాద్, సెంథిల్ కుమార్, యన్ యోగానంద రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి చంద్రగిరి ఆదర్శం

చంద్రగిరిలో ప్రారంభోత్సవాల పండుగ

200 కోట్ల రూపాయలతో అభివృద్ధి-చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: అభివృద్ధిలో రాష్ట్రానికే చంద్రగిరి అగ్రగామిగా ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అభివృద్ధి చేశారని యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. చంద్రగిరి మండలం పనపాకం, కల్ రోడ్డుపల్లి, ఎం.కొంగరవారిపల్లి, ఐతేపల్లి, అగరాల, కొటాల, చిన్నరామాపురం, కందులవారిపల్లి, నరశింగాపురం, మిట్టపాళ్యెం, రామిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీల పరిధిలోని గ్రామాలలో పూర్తి చేసిన అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేశారు. సీసీ రోడ్లు, రైతు భరోసా భవనాలు, వైయస్సార్ సమావేశ మందిరాలు, తారు రోడ్లు, గ్రావెల్ రోడ్లు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఐదు సంవత్సరాల పాలనలో చంద్రగిరి నియోజకవర్గంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందని, ఏ గ్రామానికి వెళ్ళిన అభివృద్ధి కనబడుతోందని ఆయన తెలియజేశారు. అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, తుడా చైర్మన్ మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఆపద వచ్చిన కష్టమొచ్చినా వందగొచ్చిన చెవిరెడ్డి కుటుంబం ప్రతి కుటుంబాన్ని తన కుటుంబంలా భావించి ఆదుకున్నారన్నారు. నారా వారిపల్లెలో సైతం 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జడ్పీటీసి యుగంధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ కన్వీనర్ మస్తాన్, డివిజన్ పార్టీ అధ్యక్షులు అగరాల దేవారెడ్డి, బోస్ చంద్రారెడ్డి, పసల నాగరాజు, చేగు ప్రశాంత్ గుప్తా, సర్పంచులు, ఎంపిటిసిలు, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు .

అచ్చెన్నాయుడుకు ముక్కంటి ప్రసాదాలు

విశాలాంధ్ర -శ్రీకాళ హస్తి: తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయు డుకు మంగళ వారం విజయవాడలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు కార్యదర్శి తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి కలసి అందచేశారు. అదేవిధంగా అచ్చెన్నాయుడును ముక్కంటి శేషవస్త్రంతో సన్మానించారు.

రాష్ట్రంలో పేదల ఆర్థిక అభివృద్ధికి సంక్షేమ పథకాల అమలు

విశాలాంధ్ర- సత్యవేడు: వైయస్ఆర్సీపీ అధికారం వచ్చిన తర్వాత రాష్ట్రంలో పేదల ఆర్థిక ఉన్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు జరిగినట్టు వైఎస్ఆర్సిపి సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూక తోటి రాజేష్ గుర్తు చేశారు.మంగళవారం సత్యవేడు పట్టణం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న నూకతోటి రాజేష్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా సంక్షేమ పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందింది అన్నారు.సంక్షేమ పథకాల లబ్ధికి సంబంధించి దళారుల ప్రమేయం లేకుండా నగదు బదిలీ పథకం ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి లబ్ధిదారులకు నేరుగా సొమ్మును జమ చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు.ఇదే కాక నాడు నేడు పథకాన్ని అమలు చేయడం ద్వారా కార్పొరేట్ తరహాలో ప్రభుత్వ బడుల రూపు రేఖలు మారడంతో పాటు విద్యార్థులకు అవసరమైన వసతులను కల్పించడం జరిగింది అన్నారు. దీంతోపాటు విద్యారంగంలో పెను మార్పులను తీసుకొచ్చి ప్రతి మండల కేంద్రాల్లో హై స్కూల్ స్థాయిని కళాశాల స్థాయికి పెంచడం జరిగిందన్నారు. వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ల సొమ్మును ప్రతి ఏడాది పెంచడం జరిగింది అన్నారు.గ్రామ వాలంటీర్ల ద్వారా ప్రతి నెల ఒకటో తేదీ నుంచి పింఛన్ సొమ్ము లబ్ధిదారులకు అందించిన ఘనత వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి దక్కింది అన్నారు.మరోసారి వైఎస్ఆర్సిపి పార్టీని ఆదరించి అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సహకరించాలన్నారు.అంత మునుపు నియోజవర్గ సమన్వయకర్త నూక తోట రాజేష్ స్థానిక ప్రజాప్రతినితో కలిసి వైయస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి కేకును కట్ చేశారు.అనంతరం సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సురుటపల్లి ఆలయ చైర్మన్ ఏపీఎం బాలాజీ రెడ్డి,సింగల్ విండో అధ్యక్షులు నిరంజన్ రెడ్డి,ఎంపిటిసి సరవన,సర్పంచులు రూబెన్, గోవిందస్వామి, శేఖర్,రవి రెడ్డి బాలకృష్ణ,వైఎస్ఆర్సిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, బెల్ట్ రమేష్,పెద్దిరెడ్డి వంశి రెడ్డి, శ్రీధర్ రెడ్డి,రాబర్ట్ ,మస్తానమ్మ,గురునాథం,మాజీ సర్పంచ్ గోవిందస్వామి,శ్యాం ప్రసాద్ రెడ్డి,గురునాథం, సురేష్,రమణ,రాబిన్, పూలపలని,సన్నాసయ్య,టెంకాయల కృష్ణయ్య,మాణిక్యం పాల్గొన్నారు.

సీఎం జగనన్ను మరోసారి గెలిపించండి

విశాలాంధ్ర - కార్వేటినగరం: అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ, గ్రామాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డిని మరోసారి గెలిపించాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దివిటి వీధిలో రూ.7లక్షలతో నిర్మాణం చేపట్టే సీసీ రోడ్డు పనులు స్థానిక సర్పంచ్ ధనంజయవర్మతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 99 శాతం అమలు చేసిన ఘనత వైఎస్ జగనన్నకే దక్కుతుందన్నారు. అదే విధంగా గ్రామాల్లో లక్షలు వెచ్చించి సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేపట్టిన ఘనత కూడా జగనన్నదేనని గుర్తు చేశారు. టీడీపీ అధికారంలో ఉన్నంత కాలం అభివృద్ధిని విస్మరించందని, కార్వేటినగరంలో ఎక్కడ చూసిన డ్రైనేజీ సమస్యలు, మట్టి రోడ్లతో దర్శన మిచ్చేదని, నేడు వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఎక్కడ చూసిన సీసీ రోడ్లతో నగరం కలకళలాడుతుందని చెప్పారు. అన్ని సామాజిక వర్గాలకు సంక్షేమ పథకాలు అందించి రాష్ట్ర ప్రజల కోసం ప్రతినిత్యం కృషి చేసే జగన్నను 2024 ఎన్నికల్లో మరోసారి సీఎంను చేయడానికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధంగా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యేక్రమంలో వార్డుమెంబర్ అంభిక, ఆనందరెడ్డి పలువురు పాల్గొన్నారు.

వైసిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - సదుం : సదుం మండలంలో బస్టాండు వద్ద ఎన్టీఆర్ విగ్రహం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలసి ఆవిర్భావ దినోత్సవాన్ని చానా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి ఎంపీపీ ఎల్లప్ప రావడం జరిగింది.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13 వసంతాలు పూర్తి చేసుకొని 14వ సంవత్సరం లో అడుగుపెడుతున్న సందర్భంగా ఈ రోజు బస్టాండ్ కూడలి లో విగ్రహము వద్ద విగ్రహావిష్కరణ మరియు కేక్ కట్ చేయడం జరిగింది.కార్యక్రమంలో పాల్గొనీ విజయవంతం చేసిన సదుం మండలంలోని వైయస్ఆర్సీపీ శ్రేణులకు ప్రజాప్రతినిధులకు నాయకులకు మరియు పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.

అశ్వ, సింహ వాహనాలపై ఆదిదంపతుల వైభవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 10 రోజైన మంగళవారం రాత్రి గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వరుడు అశ్వ వాహనం పైనా... జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు సింహ వాహనం పైనా అధిష్టించి పురవిహారం చేశారు. కైలాసగిరి ప్రదక్షిణకు వెళ్లి సకల దేవతా గణాలకు వీడ్కోలు పలికిన ఆదిదంపతులు రాత్రి 8గంటల ప్రాంతంలో ఆలయానికి చేరుకున్నారు. కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్న తరువాత అశ్వ, సింహ వాహనాలపై పురవిహారం చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పురవీధుల్లో ఊరేగుతున్న ఆదిదంపతులను దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

కైలాసనాధుని పరకామణి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నారాయణ వనం మండలంలోని అరణ్యకండ్రిగ పంచాయతీకి చెందిన కైలాసనాథ కోనలు వెలసిన కామాక్షంబిగా సమేతి కైలాసనాధుని హుండీ లెక్కింపు శనివారం సాయంత్రం ఆలయంలో జరిగింది. ఈ హుండీ లెక్కింపు మహాశివరాత్రి తో కలిసి 1.77.489 ఆదాయం వచ్చినట్టు ఆలయ ఈవో ఎం కృష్ణా నాయక్. ఆలయ చైర్మన్ సుబ్రహ్మణ్యం యాదవ్ తెలిపారు హుండీ లెక్కింపులో మాజీ చైర్మన్ బత్తల భాస్కర్ యాదవ్ సర్పంచ్ రత్న ఉప సర్పంచ్ మురళి పాలకమండలి సభ్యులందరూ పాల్గొన్నారు స్వామి వారికి వచ్చిన ఆదాయాన్ని బ్యాంకులో జమ చేస్తామని కృష్ణ నాయక్ తెలిపారు.

రాంకుమార్ రెడ్డిచే పలు ప్రారంభోత్సవాలు

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి మున్సిపాలిటీలో 14 సచివాలయల లో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వెంకటగిరి మున్సిపాలిటీలో ప్రతి గడప తిరిగిన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు,వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి సచివాలయానికి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 50 లక్షలు రూపాయలు అభివృద్ధి పనులు కొరకు ఇచ్చినారు. ఆ సమయంలో 25 వార్డులో సిసి రోడ్లు, డ్రైనేజ్ కాలువ లు,అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఆ పనులన్నీ పూర్తయిన సందర్భంగా ఈరోజు 14 సచివాలయలలో ప్రారంభోత్సవ కార్యక్రమమును ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొని.. అభివృద్ధి శిలాఫలకాలను ప్రారంభోత్సవం చేసినారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరిమళ



విశాలాంధ్ర - గూడూరు : అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పరిమళ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గూడూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆయుర్వేద ఆస్పత్రిని మహిళా మండలికి కేటాయించారన్నారు. ఆ స్థలంలో ఉన్న పాడైన వాహనాలు, విలువైన ఐరన్ మాయం చేసిన వారిపై, ఆలాగే వేములపాలెంలోని 25 ఎకరాల ప్రభుత్వ భూమిలో విలువైన కలపను మాయం చేసిన వైసీపీ నాయకులను విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఆర్డీఓ కిరణ్ కుమార్ కు డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం తగ్గించిన ధరలకే సిలిండర్ ఇవ్వాలి

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్: నగిరిలో వెంకటరమణా హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ బినామీ గుత్తేదారుడు విచ్చలి విడిగా ఎక్కడపడితే అక్కడే అధిక వసూలు వినియోగదారులు వద్ద అమ్మడాన్ని అడ్డుకున్న సిపిఐ పార్టీ నాయకులు, కోదండరామ్ నిన్న కేంద్ర ప్రభుత్వం సిలిండర్ పై వంద రూపాయలు తగ్గించడం జరిగింది. అది శుక్రవారం రాత్రి 12 నుంచి అమలులోకి వచ్చినప్పటికీ ఈరోజు నగరి రోడ్లు పైనే పలు ప్రాంతాల్లో డోర్ డెలివరీ లేకుండానే పాత ధరలకే 1000 రూపాయలుకి సిలిండర్ అమ్మడాన్ని సిపిఐ పార్టీ నాయకులు దృష్టికి వస్తే వెంటనే స్పందించి లబ్ధిదారులతో కలిసి అడ్డుకొని 860 రూపాయలు కే సిలిండర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తగ్గించిన ధరలకు సిలిండర్ ఇవ్వకుండా పాత ధరలకు అమ్ముకోవడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము ఈరోజు ప్రభుత్వం ప్రకటించిన విధంగా 100 రూపాయలు తగ్గించి సిలిండర్లను వినియోగదారులకు ఇవ్వాల్సిన బాధ్యత గ్యాస్ ఏజెన్సీ దారులది కానీ పాత ధరలకే సిలిండర్లు అమ్మటానికి తీవ్రంగా ఖండిస్తూ ఈరోజు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి అడ్డుకొని సంబంధించిన వెంకటరమణ హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యంతో వినియోగదారు దగ్గర ఇష్టరాజ్యంగా అధిక వసులు వారితో సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు కూడా ఆలోచించి ఈ రోజు ధరలకు అనుకూలంగా మీరు కూడా సిలిండర్లు కొనుక్కోవాలని డిమాండ్ చేశారు వెంటనే గ్యాస్ ఏజెన్సీ వారికి ఫోన్లు ద్వారా మాట్లాడిన తర్వాత కొత్తదారులకు సిలిండర్ ఇస్తామని హామీ ఇచ్చి కొత్త ధరలకే సిలిండర్లు ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నవీన్ నియోజకవర్గం కార్యదర్శి కోదండయ్య నగిరి పట్టణ కార్యదర్శి వేలన్ నాయకులు భాషా విజయకుమార్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

శివశక్తి ఛారిటబుల్ ట్రస్టుచే భక్తులకు సేవలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన కైలాస గిరిప్రదక్షిణ సందర్భంగా శ్రీ శివశక్తి సేవా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా గిరి ప్రదక్షిణ మార్గంలో గల విజయ గణపతి ఆలయం వద్ద భక్తులకు వడపప్పు పానకం పంపిణీ చేశారు. అధికసంఖ్యలో భక్తులు వడపప్పు పానకం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అద్యక్షులు జయ సుధా వరదన్ గురుకుల్, కార్యదర్శి సిద్దులయ్యనాయుడు, నీలకంతం గురుకుల్, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

యువత అభివృద్ధికే పట్టం కట్టాలి

- విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో భూమన అభినయ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతి యువత ఒక్కసారి ఆలోచన చెయ్యాలి.. నగర అభివృద్ధి గమనించాలి.. రాజకీయాలు బాగుపడాలన్నా.. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా.. యువతే కీలకం. ఈ నేపథ్యంలో యువత అభివృద్ధికి మాత్రమే పట్టం కట్టాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఎస్.డి.హెచ్.ఆర్ కాలేజీ విద్యార్థులతో ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు. అభినయ రెడ్డి మాట్లాడుతూ యువత ఆలోచించి ఓటు వేస్తే కుల రాజకీయాలు ఉండవని, గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ రెండున్నర సంత్సరాల కాలంలో తిరుపతి నగర రూపురేఖలు మారిపోయాయని తెలిపారు. ఇప్పటికే 20 మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మించామని, మాస్టర్ ప్లాన్ రోడ్లే కాకుండా 7ఫ్రీలెప్ట రోడ్లు, 5స్లిప్వే రోడ్లు, ఇంటర్నల్ రోడ్లు, కూడళ్ల సుందరీకరణ చేసి ట్రాఫిక్ ఫ్రీ నగరంగా చేయగలిగామన్నారు. భవిష్యత్తులో మరో 14మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మించే ప్రణాళికలు కూడా రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. మీలాంటి యువతకు ఉద్యోగాల కోసం ఇతర నగరాలకు వలస వెళ్లకుండా తిరుపతికి ఐటీ ఇండస్ట్రీ తీసుకొచ్చేలా అడుగులు వేస్తున్నామన్నారు. ఇది వరకే పలు మిడ్ సైజ్ కంపెనీలతో చర్చించడం జరిగిందని, ఐటీ హబ్‌గా తిరుపతి డెవలప్ అయితే మీరు ఇక్కడే కుటుంబసభ్యుల మధ్య సంతోషంగా ఉద్యోగాలు చేసుకోవచ్చు అని పేర్కొన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయండని కోరుతున్నానని అభినయ అభ్యర్థించారు.

అభివృద్ధి కోసం టీడీపీని గెలిపించండి

-బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర-ఏర్పేడు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి కోసం రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆ పార్టీ నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆమె ఏర్పేడు మండలం పంగూరులో పర్యటించారు. బొజ్జల రిషితారెడ్డికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టో గురించి వివరించారు. సూపర్ సిక్స్ తో ప్రజల జీవితాలు బాగుపడుతాయన్నారు. శ్రీకాళహస్తిలో గోపాలన్న పాలన కావాలంటే రాబోయే ఎన్నికల్లో తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు బృందమ్మ ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. శ్రీకాళహస్తి పట్టణం లోనీ మక్కా మసీద్ వద్ద ముస్లింలకు ఎంతో పవిత్రమైన మాసం రంజాన్. రంజాన్ మాసం సందర్భంగా మొదటి రోజు ఒకపొద్దు ("రోజా") సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. పట్టణ మైనార్టీ అధ్యక్షులు "మహమ్మద్ షఫీ" ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమమునకు రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాక కార్యదర్శి షాకీర్ అలీ, టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఖాదర భాష,ఖాలీల్ బాషా, చాన్ భాష, ఖాదర్ వలీ, ముజీబ్, మీర్జా, షాజహాన్, ముజీప్, డివి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

తేజో భారత్ ఆధ్వర్యంలో భక్తులకు సేవలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులకు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, తేజో భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవలు అందించారు. ఇందులో భాగంగా భక్తులకు అన్నప్రసాదం, ఎండకు సంరక్షణగా టోపీలు, ఫ్రూట్ జ్యూస్ బాటిల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీవీ అమరనాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కోనేటి అయ్యప్ప, పుణ్యం డిల్లీ కుమార్, యువమోర్చ అధ్యక్షులు భరత్ నాయుడు, సజ్జ హరీష్, చందు, చైతన్య, తుమిల్లఖాన్, అబ్దుల్లా, రవి, శ్రీధర్, నాని, రమేష్ నాయుడు, పునీత్, పవన్, కుమార్, నరేష్, శివనాథపాళెం కుమార్, జానకిరాం తదితరులు పాల్గొన్నారు.

కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు సేవలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన కైలాస గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులకు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో మజ్జిగ, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ నాయుడు, హేమంత్ రెడ్డి, రాజేష్, గిరిరెడ్డి, ధన, మోతీష్, రవి, శ్రీను, వంశీ, సురేంద్ర, గోపి, శ్యామ్, మిత్రబృందం పాల్గొన్నారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కెనరా బ్యాంకు శ్రీకాళహస్తి శాఖ వారు మంగళవారం రూ.లక్ష విరాళంగా అందించారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు ఈ విరాళం స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో ఏకాంబరం, బ్యాంక్ ఏజీఎం నాగరాజు, బ్రాంచ్ మేనేజర్ జితేంద్ర, చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

"వినియోగదారుల హక్కులు- బాధ్యతలు" అను అంశంపై పోటీలు

విశాలాంధ్ర –తిరుపతి: ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా, తిరుపతి జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం , విశ్వం హై స్కూల్ వినియోగదారుల స్కూల్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్ విద్యార్థులకు"వినియోగదారుల హక్కులు- బాధ్యతలు" అను అంశంపై వ్యాసరచన, వ్యక్తిత్వపు పోటీలు మార్చ్ 13 తేదీ ఉదయం 10 గంటలకు తిరుపతి జీవకోణలోని విశ్వం హై స్కూల్ నందు నిర్వహించబడును, గెలుపొందిన విజేతలకు మెరిట్ సర్టిఫికెట్ తో పాటు బహుమతులు అందజేయబడును, జిల్లాలోని ఆసక్తిగల విద్యార్థులు పాల్గొని సద్వినియోగం చేసుకోవలసిందిగా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు పి.రాజారెడ్డి, విశ్వం విద్యాసంస్థలు అధినేత డాక్టర్ యన్.విశ్వనాథ్ రెడ్డి ,డైరెక్టర్ తెలిపారు.మరింత సమాచారం కొరకు 9393620006 ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

టిడిపికి ఓటు వేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోండి

టిడిపి మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష

విశాలాంధ్ర –పుంగనూరు: తెలుగుదేశం పార్టీ మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష తన నివాసం నందు మంగళవారం రోజున మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువకులంతా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు పుంగనూరు నియోజకవర్గంలో చల్లా రామచంద్రారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది. యువకుల భవిష్యత్తు కోసం గతంలోరాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఎన్నో పరిశ్రమలను జాతీయ కంపెనీలను రాష్ట్రంలో నెలకొల్పి ఎందరికో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీకి ఓటేయాలని కోరుతున్నాం అన్నారు.

ఎర్రచందనం కోసం అడవిలోకి చొరబడుతున్న 6 గురు అరెస్టు

: గొడ్డళ్లు, రంపాలు స్వాధీనం

విశాలాంధ్ర –తిరుపతి: చంద్రగిరి సమీపంలోని భాకరాపేట అటవీ ప్రాంతంలో గొడ్డళ్లు, రంపాలతో చొరబడుతున్న ఆరుగురిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆర్ ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఏఆర్ ఎస్ ఐ మహేశ్వర నాయుడు టీమ్ భాకరాపేట అనంతపురం హై వే లోని ఒక ప్రయివేటు కాలేజ్ ఎదురుగా ఉన్న అడవుల్లో కూంబింగ్ చేపట్టారు. అక్కడ కొంతమంది వ్యక్తులు అడవుల్లోకి చొరబడుతుండగా వారిని చుట్టుముట్టారు. పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. వారిలో ఆరుగురిని పట్టుకో గలిగారు. వారిని సత్యసాయి జిల్లాకు చెందిన ఆనేవాళ్ళ హరి (43), తిరుపతి రూరల్ కు చెందిన మురుగయ్య (27), తమిళనాడు కళ్లకురిచ్చికి చెందిన వెల్ మురుగన్ (46), ఏలుమలై (46), మురుగన్ తంగవేల్ (37), మహేంద్రన్ మురుగేషన్ (30) లను అరెస్ట్ చేశారు. తప్పించుకున్న మరో ఆరుగురు కోసం గాలిస్తున్నారు. పట్టుబడ్డ వారి నుంచి 3 బస్తాల్లో గొడ్డళ్లు, రంపాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌లో నమోదు చేయగా సీఐ శ్రీనివాసులు దర్యాప్తు చేస్తున్నారు.

కొల్లా గుంటలో గంగమ్మకు అంబళ్లు

విశాలాంధ్ర –కార్వేటినగరం :మండల పరిధిలోని కొల్లాగుంట గ్రామంలో మంగళవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో నడివీధి గంగమ్మ వద్దకు ఊరేగింపుగా వచ్చి అంబలి పోసి మొక్కులు తీర్చుకున్నారు. జాతర కమిటీ సభ్యుల అందరి ఆమోదంతో జాతరను ఏప్రిల్ రెండు, మూడవ తేదీలలో జరుపుటకు జాతర కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వచ్చిన భక్తులందరికీ అంబళ్లను గ్లాసులో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గ్రామస్తుల ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది.

ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర –చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో వైసీపీ ఆవిర్భావ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చిత్తూరులో ఘనంగా నిర్వహించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13 సంవత్సరాలు పూర్తి చేసుకుని 14 సంవత్సరంలోకి అడుగుఎట్టిన శుభ సందర్భంలో చిత్తూరు నియోజకవర్గంలోని పార్టీ కార్యాలయంలో చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంసీ విజయనంద రెడ్డి జండా ఆవిష్కరించి కేక్ కట్ ఈ వేడుకలు ప్రారంభించారు కార్యక్రమంలో నగరం మేయర్ ఆముద చిత్తూరు కార్పొరేషన్ లోని మేయర్ డిప్యూటీ కోఆప్షన్ మెంబెర్ లు కార్పొరేటర్లు గుడిపాల చిత్తూరు రూరల్ మండలానికి సంబంధించిన జడ్పిటిసిలు,ఎంపీపీలు ఎంపీటీసీలు,సర్పంచ్ లు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిత్య అన్నదానానికి రూ.50వేలు విరాళం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి దేవస్థానము నందు జరుగు నిత్య అన్నదానానికి క్రీ."శే"ఏకొల్లు లలితమ్మ జ్ఞాపకార్ధం వారి కుమార్తెలు, సూళ్ళూరుపేట వారు రూ.50,000 నగదును సహాయ కమిషనరు దబ్బగుంట వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు ముప్పాళ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం కోసం మళ్లీ వైకాపాకే పట్టం

ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మి

విశాలాంధ్ర - పాకాల : అభివృద్ధి , సంక్షేమం కొనసాగాలంటే మళ్ళీ వైఎస్ ఆర్సిపి ప్రభుత్వమే రావాలని చంద్ర గిరి శాసన సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవి రెడ్డి లక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం పాకాల మండలంలోని దామలచెరువు, మొగరాల ,ఉప్పరపల్లి , మద్దినాయన పల్లి ,గానుగపెంట , పెద్దరామాపురం, చెన్నుగారి పల్లి గ్రామపంచాయతీలలో ఆర్ఓ ప్లాంట్లు ,తారు రోడ్లు, సిసి రోడ్లు , ఆర్ బి కే భవనాలు, వైయస్సార్ సమావేశం మందిరాలు వంటి పలు అభివృద్ధి పనులను మంగళవారం ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త పై నమ్మకంతో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం తమ బాధ్యత అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన కుమారుడిని ఆశీర్వదించి గెలిపించాలని మరింత బాధ్యతగా పనిచేసి అభివృద్ధిని కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం ,ఎంపీడీవో నాగేంద్రబాబు, వైకాపా మండల పరిశీలకులు కేశవమూర్తి రెడ్డి ,వైకాపా కన్వీనర్ నంగా నరేష్ రెడ్డి, స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు వైకాపా నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికలలో పులివర్తి నానిని గెలిపించండి..పులివర్తి నాని సోదరి ధనలక్ష్మి

విశాలాంధ్ర - పాకాల : రాబోయే అసెంబ్లీ ఎన్నికల లో టిడిపికి ఓటు వేసి పులివర్తి నానిని ఎమ్మెల్యేగా గెలిపించాలని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పులివర్తి నాని సోదరి ధనలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం పాకాల మండలం లోని ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో రెండవ రోజు ధనలక్ష్మి ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మడి వారి ఇండ్లు, వేమయ్య గారి ఇండ్లు, మల్లెల చెరువుపల్లి ,మల్లెల చెరువుపల్లి హరిజనవాడ, పచ్చిపాల ఇండ్లు నగిరి ఇండ్లు నల్ల గుట్ట ఇండ్లు ,పోలవరపు ఇండ్లు తువ్వసేను వడ్డిపల్లి గ్రామాలలో ఇంటి ఇంటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గురించి వివరించారు. మిని మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని తెలియజేశారు. చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి పులి వర్తి నాని కృషి చేస్తారని కావున వచ్చే ఎన్నికలలో నానిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైయస్ఆర్ చేయూత నిధుల పంపిణీ

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలో మంగళవారం వైయస్సార్ చేయూత నాలుగవ విడత నిధులను చంద్రగిరి శాసన సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి చేతుల మీదుగా పంపిణీ చేశారు. దామల చెరువులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండ లంలోని 2638 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 18,750 చొప్పున మొత్తం 4.95 కోట్ల రూపాయల నిధులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఏపిఎం కోమలాదేవి, ఎంపీపీ లోకనాథం ,సర్పంచ్ సునీత ఎంపీటీసీ గౌతమి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేశాం.. చేపట్టిన అభివృద్ధే నిదర్శనం

ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించండి..తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :చంద్రగిరి నియోజకవర్గంలో కష్టపడి పనిచేశాం, అభివృద్ధిని ప్రజలకు చేరువ చేశామనేందుకు కళ్ళకు కనిపిస్తున్న అభివృద్దే నిదర్శనమని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు.మంగళవారం తిరుపతి రూరల్ మండలం పరిధిలో సి.మల్లవరం, పెరుమాళ్ళ పల్లి, వేంకటపతి నగర్, గాంధీపురం, పేరూరు, చెర్లోపల్లి, పైడి పల్లి, రామానుజ పల్లి, గొల్లపల్లి, లింగేశ్వర నగర్ పంచాయతీలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. అభివృద్ధి పనులను ప్రజలకు అంకితం చేశారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఆయా పంచాయతీ పాలకులు, నాయకులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. పండుగ వాతావరణంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం జరిగింది. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కృషి పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తుడా ఛైర్మెన్ కు అభినందనలు తెలియజేశారు. ప్రతి పంచాయతీలో వాటర్ ప్లాంట్ లను ప్రారంభించారు. శుద్ధ నీటిని ప్రజలకు అందజేసి నీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టారు.అలాగే సీసీ రోడ్లు ప్రారంభించి ప్రజల రహదారి ఇబ్బందులను దూరం చేశారు. సచివాలయం నిర్మాణంతో ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేశారు. రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రం, పాడి పరిశ్రమ అభివృద్ధికి పాల శీతలీకరణ కేంద్రం, స్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాలు, డ్రెయిన్లు, కాలువలు, సమావేశ మందిరంలో ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు తిరుపతి రూరల్ మండలంలోని పంచాయతీలు కేంద్రంగా నిలుస్తున్నాయి.అభివృద్ధి పనులు, సంక్షేమం రెండు కొనసాగాలంటే సీఎం జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ సీఎం గా ఎన్నుకోవాలని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. చంద్రగిరి నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి సమకాలీన చేపట్టామని స్పష్టం చేశారు. రహదారులు లేని పంచాయతీలు లేవన్నారు. ప్రజలకు అవసరమైన వ్యవస్థ ల నిర్మాణాలతో పంచాయతీలు వెలుగొందుతున్నాయన్నారు. మీ బిడ్డగా, మీకు సేవ చేసే భాగ్యాన్ని ఇవ్వాలని ప్రజలను కోరారు. మరింత బాధ్యతగా పనిచేస్తాం.. ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించండని విన్నవిం

ముఖ్యమంత్రిని కలిసిన దువ్వూరు బాలచంద్రారెడ్డి

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : ఆంధ్ర ్ప్రదేశ్ ముఖ్య మంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి ని రాష్ట్ర గనులు, అటవీ, పర్యావరణ,ఇంధన శాఖ మంత్రి తిరుపతి జిల్లా సమన్వయకర్త పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో కలిసి శ్రీ చెంగాలమ్మ దేవాలయం చైర్మన్ దువ్వూరు బాలచం ద్రారెడ్డి మంగళవారం 3గం.లకు సీఎం నివాసంలో కలిసి వారికి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దువ్వూరు బాలచంద్రారెడ్డి తో కాసేపు మాట్లాడుతూ ప్రత్యేకంగా సూళ్లూరుపేట నియోజకవర్గం పరిస్థితుల గురించి ఆరా తీశారు. అదేవిధంగా ఆ నియోజకవర్గాల ఉన్నటువంటి పరిస్థితులు గురించి కూడా చర్చించారు. ఏది ఏమైనా ఈసారి జరిగేటువంటి సాధా రణ ఎన్నికల్లో అందరూ కష్టపడి సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీ వయ్యను గెలిపించాలని ఆ బాధ్యత బాలచంద్రారెడ్డిని తీసుకోవాలని చెప్పడం జరిగింది. అందుకు బాలచంద్రారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ కచ్చితంగా ఈసారి మంచి మెజారిటీతో సూళ్లూరుపేట ఎమ్మెల్యే ని గెలిపించి మీకు కానుకగా ఇస్తామని అదేవిధంగా మళ్ళీ మిమ్మల్ని ముఖ్యమంత్రిగా చూడాలని భావిస్తున్నామని ఈసారి కచ్చితంగా సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గాల్లో ఉన్నటువంటి అభ్యర్థులు ఇద్దరిని తప్పక గెలిపించుకొని వస్తామని తెలియజేశారు. ముఖ్యమంత్రి బాలచం ద్రారెడ్డి ని మీరు ఓదార్పు యాత్ర నుంచి, పార్టీ ఆవిర్భావం నాటి నుండి పార్టీకి చేసినటువంటి సేవలు ఎప్పుడు మాకు గుర్తుంటాయని, మీకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని తెలియజేశారు.

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర - గూడూరు : బీసీలకు చంద్రబాబు నాయుడు అందించిన వరాలపై మాజీ శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు గూడూరు టీడీపీ కార్యాలయంలో క్లస్టర్ 3 ఇంచార్జ్ నిమ్మకాయల నరసింహులు అధ్వర్యంలో బీసీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయహొ బీసీ డిక్లరేషన్ తో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే మనకు అందించే వరాల గురించి వివరించారు.బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ అమలు చేస్తామన్నారని, ప్రత్యేక రక్షణ చట్టం చట్టం తీసుకొస్తామన్నారన్న విషయాలను గుర్తు చేశారు. బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ. లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తారన్నారు. వైసీపీ ప్రభుత్వం రూ. 75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించిందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు వైసీపీ ప్రభుత్వం 34 శాతం నుండి 24 శాతానికి తగ్గించిందన్నారు. 16,800 పదవులు దూరం చేశారని గుర్తు చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తారన్నారు.చట్ట సభల్లో బీసీలకు 33శాతం రిజర్వేషన్ కోసంతీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామన్నారు.చంద్రన్న బీమా రూ.10 లక్షలతో పునరుద్ధరిస్తారన్నారు.పెళ్లి కానుకలు రూ. లక్షకు పెంపు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లేల శ్రీనివాసులు, కాకాని తిరుపాల్, బత్తిన ప్రణీత్ యాదవ్, ఆర్ఎస్కే సద్దాం, కుమ్మురు సుమన్, ఆసనాపురం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సాధారణ సమావేశం

విశాలాంధ్ర- సూళ్లూరుపేట : పట్టణంలోని శ్రీ శక్తి భవనంలో మున్సిపల్ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి అధ్యక్షత వహించారు. పట్టణంలో ఏదైనా అత్యవసర పనులు ఉంటే వెంటనే ఆ పనులు జరిగే విధంగా చూడాలని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ముత్తుకూరు లక్ష్మమ్మ మాట్లాడుతూ తమ వార్డులో తాము అడిగిన పనులు చేయలేదని ఇప్పుడు ఎమర్జెన్సీ పనులు చేసుకోవచ్చు అనడం ఎంతవరకు కరెక్ట్ అని తెలిపారు. తమవార్డులో సమస్యలు ఉన్నాయని అవి వెంటనే తీర్చాలని అలా సమస్యలు తీర్చకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, వార్డు సభ్యులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ వాలంటీర్ల కమిటీలో రవి నాయుడు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో శంఖారావం పూరించడానికి చిలకలూరిపేట వద్ద తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి సంయుక్త బహిరంగ సభకు పనిచేయనున్న వాలంటీర్ల కమిటీలో తిరుపతికి చెందిన రవి నాయుడును కో - ఆర్డినేటర్ గా నారా లోకేష్ ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దేశ రాష్ట్ర ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుకు, నారా లోకేష్ కు, అచ్చెన్నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సభ విజయవంతం చేయడంలో వాలంటీర్ లు క్రియాశీలక పాత్ర పోషిస్తారని ఆయన అన్నారు.

పుదుకుప్పంలో పేకాట రాయళ్ళు ఐదుగురు అరెస్టు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం పుదుకుప్పం గ్రామానికి సమీపంలోని మామిడి తోటలో పేకాట స్థావరంపై స్థానిక ఎస్సై వీరాంజనేయులు ఆధ్వర్యంలో పోలీస్ బృందం మంగళవారం దాడులు నిర్వహించారు.ఇందుకు సంబంధించి పేకాట ఆడుతున్న ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి 7980 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్టు ఈ సందర్భంగా సత్యవేడు ఎస్సై వీరాంజనేయులు పేర్కొన్నారు.పేకాటరాయాల్లో అశోక్, ముని నందన్, శేఖర్, జానకి రామన్, శ్రీనివాసులు తదితరులు ఉన్నట్టు అని చెప్పారు.దీనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు.

కార్మికులకు ప్రభుత్వం జీ.వో 36 ప్రకారం వేతనాలు చెల్లించాలి

ఆం.ప్ర. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామచంద్రయ్య డిమాండ్

విశాలాంధ్ర -చిత్తూరు: మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ జీవో 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామచంద్రయ్య డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లా మున్సిపల్ పారిశుధ్యం అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ముఖ్యుల సమావేశం చిత్తూరులోని ఎస్ టి యు కార్యాలయంలో ఎం.వాసు అధ్యక్షతన జరిగింది సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ.పీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోరేపల్లి రామచంద్రయ్య, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ నాగరాజు లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న పారిశుధ్యం విభాగం ,ఇంజనీర్ విభాగం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, వేతనాలు పెంచాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు పారిశు ద్యం కార్మికులు, ఇంజనీరింగ్ విభాగం కార్మికులు నిరవధికంగా సమ్మె చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల న్యాయమైన సమస్యలను తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం ,రాష్ట్ర సంఘాల నాయకులను చర్చలకు ఆహ్వానించి చర్చించిన మీదట ఒక అవగాహన కుదిరి సమ్మెను విరమింప చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే రాష్ట్ర కార్మిక సంఘాలతో ఒప్పందం చేసుకుందో దాని ప్రకారం సమస్యలను పరిష్కరించాలని ,ప్రభుత్వం విడుదల చేసిన జీవో 36 ప్రకారం 21000 వేతనాలు చెల్లించాలని ,డ్రైవర్లకు 24 వేల ఐదువందల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు వి సి గోపీనాథ్ ,దాసరి చంద్ర, కే రమాదేవి, చిత్తూరు జిల్లా మున్సిపల్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వాసు, జయశంకర్ , సుగుణ,వినాయక, బాబు, శ్రీనివాసులు,చిత్ర,సుకన్య ,బుల్లెమ్మ ,వినోద్ ,మునిరత్నం,గోవిందస్వామి, సుభాషిని,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన త్రిపుర విద్యార్థుల బృందం

విశాలాంధ్ర– సత్యవేడు:కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ చొరవతో 'ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్' యువ సంఘం కార్యక్రమంలో భాగంగా త్రిపుర కు చెందిన 45 మంది విద్యార్థులు, అధ్యాపకుల బృందం మంగళవారం శ్రీసిటీని సందర్శించింది. శ్రీసిటీ వేగవంతమైన పారిశ్రామిక అభివృద్ధిని విద్యార్థులకు పరిచయం చేయడమే ఈ పర్యటన ప్రధాన లక్ష్యం.బృందానికి స్వాగతం పలికిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, కేంద్ర విద్యాశాఖ చొరవను ప్రశంసించారు. దేశ సమైక్యతను చాటిచెబుతా దేశంలోని విభిన్న ప్రాంతాలు, సంస్కృతులు, సాంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేసే ఈ కార్యక్రమానికి శ్రీసిటీని ఎంపిక చేయడం తాము గౌరవప్రదంగా భావిస్తున్నాం అన్నారు.శ్రీసిటీ గురించి వివరిస్తూ ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్, ఎఫ్ ఎం సీ జీ, ఇతర వివిధ రంగాలకు సంబంధించి భారత్ తో సహా 28 దేశాలకు చెందిన 210 పరిశ్రమలు ఇక్కడ ఉన్నాయని తెలిపారు. ఈ కంపెనీలు మేక్ ఇన్ ఇండియా నినాదాన్ని బలపరుస్తూ భారీ ఉద్యోగాల కల్పనకు ఎలా కృషి చేస్తున్నాయో వివరించారు.అలాగే ఇటీవల శ్రీసిటీ పర్యటించిన మిజోరాం గవర్నర్ కోరిక మేరకు ఈశాన్య యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా శ్రీసిటీ చురుకుగా పనిచేస్తోందని డాక్టర్ సన్నారెడ్డి వెల్లడించారు.శ్రీసిటీ అధికారులతో పరస్పర చర్చా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఎంతో ఆసక్తితో శ్రీసిటీ గురించి పలు అంశాలపై ప్రశ్నలడిగి తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు. అనంతరం శ్రీసిటీ పరిసరాలను చుట్టిచూశారు. ఈ-ప్యాక్, ఆంబర్ పరిశ్రమలను సందర్శించి, అక్కడ ఉత్తత్తులు, పని వాతావరణం గురించి పరిశ్రమల అధికారులతో చర్చించారు.శ్రీసిటీ ప్రపంచ శ్రేణి సదుపాయాలు,చక్కని వాతావరణం తమనెంతగానో ఆకట్టుకుందని విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తమ అధ్యయనానికి, భవిష్యత్ ప్రణాళికలకు ఈ పర్యటన ఎంతో ఉపయోగకరమన్న వారు, తమకు ఆతిథ్యమిచ్చిన శ్రీసిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.భారతదేశం యొక్క సంస్కృతి, సంప్రదాయాలు, జాతీయవాదం ఇతర అంశాల పట్ల అవగాహన కల్పించడానికి, ఈశాన్య రాష్ట్రాలు మరియు దేశంలోని ఇతర ప్రాంతాల ప్రజల మధ్య పరస్పర సంబంధాలను బలోపేతం చేయడానికి భారత ప్రభుత్వం 'ఏక్ భారత్ శ్రేష్ట భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో అంతర్భాగమైన యువ సంఘం కార్యక్రమం ద్వారా దేశంలోని ఉన్నత విద్యాసంస్థల విద్యార్థులను ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి పంపి ఆయా ప్రాంతాలలో పర్యాటకం, సంప్రదాయాలు, సుస్థిర అభివృద్ధి, టెక్నాలజీ, ప్రజల మధ్య అనుసంధానం వంటి ఐదు ప్రధాన అంశాలలో అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమానికి ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ కు ఐఐఎస్ఆర్ తిరుపతి నోడల్ సంస్థగా వ్యవహరిస్తోంది.

త్రికూటమిలో ఎవరి సంబరాలు వారివే

విశాలాంధ్ర–తొట్టంబేడు: త్రికూట మిలో అభ్యర్థులు ఖరారు చేయకనే తమ పార్టీ నేతకే టికెట్ ఖరారు చేశారంటూ శ్రీకాళహస్తిలో సోమవారం రాత్రి టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు సంబరాలు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. టీడీపీ, జనసేన, బీజేపీ సార్వత్రిక ఎన్నికల కోసం త్రికూటమిగా ఏర్పడిన సంగతి తెలిసిందే. శ్రీకాళహస్తిలో త్రికూటమి అభ్యర్థిగా టీడీపీ నుంచి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు, జనసేన నుంచి వినుత కోటా, బీజేపీ నుంచి కోలా ఆనంద్ టికెట్ ఆశిస్తున్నారు. ఈ కూటమికి సంబంధించి శాసనసభ అభ్యర్థుల జాబితా ఈ నెల 14వ తేదీ వెలువడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే శ్రీకాళహస్తిలో త్రికూటమి నుంచి తమ పార్టీ అభ్యర్థికే టికెట్ ఖరారు అయిందంటూ ఎవరికి వారు సంబరాలు చేసుకుంటున్నారు. టీడీపీ శ్రేణులు ఒక అడుగు ముందుకు వేసి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి టికెట్ ఖరారు చేశారంటూ ఆయన అనుచరవర్గం బాణసంచాలు కాల్చారు. జనసే నకు ఖరారు చేశారంటూ వినుత కోటా అనుచరులు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారు. ఇక బీజేపీ విషయానికి వస్తే ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కు టికెట్ ఖరారు అయిందంటూ త్రికూటమి ఏర్పడినప్పటి నుంచి ప్రచారం చేస్తున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా తనకు హామీ ఇచ్చారని కోలా ఆనంద్ తన అనుచరులకు చెబుతున్నట్లు సమాచారం. ఇలా ఎవరికి వారు తమకే త్రికూటమి టికెట్ అంటూ సంబరాలు, ప్రచారం చేసుకుంటుండటంతో శ్రీకాళహస్తిలో గందరగోళ పరిస్థితి నెలకొంది. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఇంటికి వచ్చిన వెంటనే ఆయన తల్లి బొజ్జల బృందమ్మ వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు. ఇక శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు కూడా శ్రీకాళహస్తి టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఎస్సీవీనాయుడు తన అనుచర గణంలోని ముఖ్య నేతలతో కలసి సుమారు పది రోజులుగా విజయవాడలోనే ఉంటూ చంద్రబాబునాయుడు అపాయింట్ మెంటు కోసం ఎదురు చూ స్తున్నారు. చంద్రబాబునాయుడు ఈయనకు సోమ వారం అపాయింట్ మెంటు ఖరారు చేశారని... అయితే త్రికూటమి నేతలతో భేటీ ఆలస్యం కావడంతో అది రద్దు అయిందని ఆయన అనుచరులు చెబుతున్నారు. చంద్రబాబుతో కలసిన తరువాతనే ఎస్సీవీనాయుడు శ్రీకాళహస్తికి వస్తారని ఆయన అనుచరులు చెబుతున్నారు. ఇక బీజేపీ నుంచి టికెట్ ఆశిస్తున్న కోలా ఆనంద్ కూడా మంగళవారం ఉదయమే శ్రీకాళహస్తి నుంచి విజయవాడ బయలుదేరి వెళ్లారు. అక్కడ ఆయన బీజేపీ రాష్ట్ర అధిష్టానంతో కలసి చర్చించినట్లు సమాచారం. త్రికూటమి అభ్యర్థిగా తనకే టికెట్ ఖరారు అవుతోందని కోలా ఆనంద్ ధీమాగా చెబుతున్నారు. ఇదిలా ఉండగా జనసేన నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా మాత్రం ఓ కేసుకు సంబంధించి చిత్తూరు న్యాయ స్థానంలో వాయిదా ఉంటే అక్కడకు వెళ్లారు. ఈమె కూడా శ్రీకాళహస్తి టికెట్ తనకే కావాలని జనసేన అధిష్టానంపై తీవ్రంగా ఒత్తిడి తెస్తోంది. ఈ నలుగురిలో శ్రీకాళహస్తి టికెట్ ఎవరికి వరిస్తుందో గురువారం తెలిసే అవకాశం ఉంది.

యువతకు ఓటు హక్కుపైఅవగాహన కల్పించాలి :కలెక్టర్

విశాలాంధ్ర –చిత్తూరు : 18 సంవత్సరాలు నిండిన యువత తప్పనిసరిగా ఓటర్ గా నమోదు అయ్యి ఎన్నికల్లో ఓటు హక్కువినియోగించే కొనేల అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు.మంగళవారం డీఆర్డీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువత తప్పనిసరిగా ఓటర్ గా నమోదు అయ్యి ఎన్నికల్లో ఓటు హక్కువినియోగించే కొనేల అవగాహన కలిగించాలన్నారు. డీఆర్డీఏ,మెప్మా ఆధ్వర్యంలో గ్రామంలో ను పట్టణాల్లోను యువత ఓటర్లు ఎక్కువగా ఉండే కళాశాల లోను, 18 సం వత్సరాలు నిండిన యువత ఓటర్ గా నమోదు అయ్యేలా ర్యాలీలు,సదస్సులు,ఆట పాటు కార్యక్రమాల ద్వారా ఓటర్లు ఓటు హక్కు వినియోగం పై ప్రతి రోజు గ్రామ స్థాయిలోను,వార్డు స్థాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అంతకు ముందు జ్యోతిరావు పూలే భవనం నందు మహిళ సంఘాల సభ్యులు వేసి ముగ్గులను కలెక్టర్ తిలకించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర బలగాలతో పట్టణంలో పోలీసుల కవాతు

విశాలాంధ్ర - పుంగ నూరు: 2024 ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్నికల నోటిఫికేషన్ రానుండడం తో నియోజకవర్గ పరిధిలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా పలమనేర్ డిఎస్పీ మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు పుంగనూరు అర్బన్ సీఐ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రోజున కేంద్ర బలగాలతో పట్టణంలో పోలీసుల కవాతు నిర్వహించడం జరిగింది. అదే రీతిలో మండల పరిధిలో సమస్యాత్మకమైన ప్రాంతాల్లో కూడా ఈ కవాతు నిర్వహించి ఎన్నికలు సజావుగా జరగడానికి ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సిఐ రాఘవరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్వహించడం జరుగుతున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర రెజ్లింగ్ పోటీలకు తిరుపతి జిల్లా జట్టు ఎంపిక

విశాలాంధ్ర -తిరుపతి : స్థానిక శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు తిరుపతి జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 20 రెజ్లింగ్ టీం సెలక్షన్స్ జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలమంచిలి ప్రవీణ్, కార్యదర్శి ఆర్ శ్రీధర్ మరియు తిరుపతి డి.ఎస్.డి.ఓ సయ్యద్ సాహెబ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ రెజ్లింగ్ క్రీడాకారులు దేహదారిఢ్యంతోపాటు మానసికంగా కూడా దృఢంగా ఉన్నట్లయితే పోటీలలో మంచి ఫలితాలు సాధిస్తారని అదేవిధంగా క్రీడాకారులు అందరూ ప్రతి రోజు ప్రాక్టీస్ చేయడం వల్ల మంచి ఫలితాలు సాధిస్తారని అన్నారు. ఈ పోటీలలో ఎన్నికైన జట్టు వివిధ విభాగాలలో బి సాయి తేజ,ఏ హేమంత్ ,ఎన్ గోపి, కే భార్గవ్ నందకుమార్,పి సుమన్,టి మహేష్,ఏ ఆనంద్,డి లీలా మోహన్, పృథ్వి ,ఎన్ జ్యోతి ప్రకాష్, వి కార్తీక్,ఎస్ మహేష్ ,ఏ నాగరాజు ,బి రాజేష్ తదితరులుఈనెల 20వ తేదీ మరియు 21వ తేదీ లలో చిత్తూరు నందు జరిగే రాష్ట్ర రెజ్లింగ్ పోటీలలో పాల్గొననున్నారని రెజ్లింగ్ అసోసియేషన్ తిరుపతి జిల్లా కార్యదర్శి బి ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సురేష్ మరియు గోపి నాయుడు పాల్గొన్నారు.

నేడు ధర్మకర్తల మండలి సమావేశం

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ధర్మకర్తల మండలి సమావేశం బుధవారం ఉదయం 9గంటలకు ఆలయ పరిపాలన భవనంలోని సమావేశపు మందిరంలో నిర్వహించనున్నట్లు 'మండలి' అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు వారు మంగళవారం ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశానికి ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, ఆలయ అధికారులు హాజరు కావాలని వారు కోరారు.